**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 28 ఆగస్టు, 2022.**

**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

## ఉపాధ్యాయులపై నిర్బంధాన్ని ఆపండి
## సిపిఐ(యం) డిమాండ్

సిపిఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబరు 1న ఛలో విజయవాడ పిలుపు భగ్నం చేసేందుకు సాధారణ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకుల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టించడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణం ఈ నిర్బంధాన్ని ఆపి శాంతియుతంగా జరిపే విజయవాడ ప్రదర్శనకు అనుమతించాలని, ఉపాధ్యాయ సంఘాలతో సిపిఎస్‌పై చర్చించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగులకు భ్రమలు కల్పించి ఇప్పుడు మడమ తిప్పి మోసం చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి. తాము చేసిన తప్పుకు ఉపాధ్యాయుల్ని శిక్షించడం నేరం. మధ్యలో జిపిఎస్ అని మరో కూని రాగం తీసి ప్రజల్ని తప్పుదారి పట్టించి ఉపాధ్యాయులపై పురిగొల్పాలని తప్పుడు ప్రచారం సాగించడం దారుణం. విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నది ప్రభుత్వం, దాని విధానాలు. తమ తప్పుకు ఉపాధ్యాయులపై నేరం మోపడం అన్యాయం. ఇప్పటికైనా ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేయాలని, నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

ఉపాధ్యాయులపై పెట్టిన బైండోవర్ కేసుల్ని తక్షణం ఉపసంహరించుకోవాలి. ఉపాధ్యాయుల పట్ల శత్రు వైఖరిని విడనాడి వారితో చర్చలు జరిపి సామరస్యంగా పరిష్కరించాలి. శాంతిభద్రతకు భంగం కలిగే విధంగా పోలీసులు గానీ, ప్రభుత్వం గానీ వ్యవహరించరాదని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి